నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,12 సెప్టెంబర్ 2024

వరద బాధితులకు అండగా చింతమనేని ఛారిటబుల్ ట్రస్ట్

- రూ.4లక్షలు విరాళాం సిఎం చంద్రబాబుకు అందచేసిన ఎమ్మెల్యే

ఏలూరు,మేజర్‌న్యూస్: ఆపదలో ఉన్నవారు ఎవరైనా సరే వారికి అండగా నిలబడటం చింతమనేని నైజం అని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మరోసారి నిరూపించారు. ఇటీవల జరిగిన వరదల వల్ల ముంపుకు గురైన ప్రజలను ఆదుకునేందుకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తన చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ తరపున నాలుగు లక్షల రూపాయల విరాళాన్ని సీఎం సహాయ నిధికి అందించారు. ఏలూరులో వరద పరిస్థితి పై సమీక్షించడానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు 4 లక్షల రూపాయల చెక్కును చింతమనేని ప్రభాకర్ స్వయంగా అందజేశారు. అదేవిధంగా ఇటీవల దెందులూరు మండలం కొవ్వలి గ్రామానికి చెందిన గ్రామ మహిళల బృందం రాజధాని అమరావతి నిర్మాణం కోసం గ్రామంలో సేకరించిన సుమారు 5 లక్షల రూపాయల విరాళాల కలిగి ఉన్న డబ్బాను సైతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే ప్రభాకర్ అందజేశారు.

డివైడర్ను ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు

ఏలూరు,మేజర్‌న్యూస్: ఏలూరు రూరల్ సమీపంలో ఉన్న ఆశ్రమం ఆసుపత్రి వద్ద శ్రీ సాయి బాలాజీ ప్రైవేట్ ట్రావెల్ బస్సు డివైడర్ను ఢీకొంది. హైదరాబాద్ నుంచి ఒడిస్సా వెళ్తూ ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో 15 మందికి గాయాలు కాగా,మరో నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. హైవే సిబ్బంది క్షతగాత్రులను 108 వాహనాల్లో ఏలూరు సర్వజన ప్రభుత్వఆసుపత్రికి తరలించారు. ప్రయాణికులు అంతా ఒడిస్సాకు చెందిన వారిగా గుర్తించిన పోలీస్ సిబ్బంది.

ప్రతీ ఒక్కరికీ న్యాయం చేసే బాధ్యత నాది

- పంట నష్టం ఎకరాకు రూ.10వేలు అందిస్తాం
- వరదల వల్ల నష్టపోయిన రైతాంగానికి అండగా ఉంటాం
- పారదర్శకతతో, జవాబు దారీ తనంతో ప్రతీ నష్టాన్ని సర్వే చేయిస్తాం
- కొల్లేరు ప్రాంతంలో వరద నష్టాన్ని హెలికాప్టర్ ద్వారా పరిశీలించిన సిఎం

ఏలూరు,సూర్యబ్యూరో : వరదలలో నష్టపోయిన ప్రతీ ఒక్కరికీ న్యాయం చేసే బాధ్యతను తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్పష్టంచేశారు. ఏలూరు జిల్లాలో వరదలనష్టాన్ని బుధవారం హెలికాప్టర్ లో ఏరియల్ సర్వేద్వారా ముఖ్యమంత్రి పరిశీలించారు. అనంతరం ఏలూరులోని సర్ సి.ఆర్.రెడ్డి డిగ్రీ కలసి ఆడిటోరియంలో కొల్లేరు, ఉప్పుటేరు, తమ్మిలేరు వరద పరిస్థితిపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. అనంతరం బాధితుల కష్టాలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో వరదల కారణంగా జరిగిన ప్రతీ నష్టాన్ని పారదర్శకతతో, జవాబుదారీతనంతో లెక్కిస్తామ న్నారు. మీ కష్టాలను కళ్లారా చూశానని, వరదల కారణంగా నష్ట పోయిన ప్రతీ ఒక్కరికీ న్యాయం చేసే బాధ్యతను తీసుకుంటా మన్నారు. వరిపంట వేసిన రైతులు 70 రోజులు తర్వాత చేతికి పంట వచ్చే సమయంలో కోల్పోతే ఆరైతు భాద వర్ణనాతీత మన్నారు. ఈసారి హెక్టారుకి పంటనష్టం రూ.17వేలు నుంచి రూ.25 పెంచి అందిస్తామని రైతులకు ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. వరికి ఎకరాకు రూ.10వేలు పంటనష్ట పరిహారం ఇస్తామన్నారు. 11లక్షల 40వేల క్యూసెక్కుల నీరు ప్రకాశం బ్యారేజికి వస్తుంటే 5 టన్నుల బరువుఉండే మూడు బోటులను ఒకదానికొకటి తాడు కట్టి వదిలారని దీనితో బ్యారేజి దెబ్బతినివుంటే లంక గ్రామ ప్రజల పరిస్థితి ఏమయ్యేదని అన్నారు. తమ హయాంలో రౌడీలు లేకుండా చేశామని రాయలసీమలో ముఠా నాయకులు లేకుండా ఛేశామని అదే విధంగా మతవిద్వేషాలు లేకుండా మెరుగైన పాలన అందించామన్నారు.

తిరుమల బ్రహ్మోత్సవాల్లో తనపై బాంబులతో దాడి చేసినా ప్రజల కోసం ప్రాణాలను పట్టించుకో కుండా ముందుకు వెళ్లామన్నారు.

ఈకార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారధి, డా.నిమ్మల రామానాయుడు, ఏలూరు యంపి పుట్టా మహేష్ కుమార్, శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), డా.కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు,కనుమూరి రఘు రామ కృష్ణంరాజు, నగరమేయర్ షేక్ నూర్జాహాన్ పెదబాబు, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి,జిల్లా ఎస్పీ కె.ప్రతాప్‌శివకిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, మాజీ శాసనసభ్యులు గన్నివీరాంజనే యులు, ఘంటా మురళీ రామకృష్ణ,రామరాజు సర్.సిఆర్ రెడ్డి కళాశాల సంస్థల చైర్మన్ అల్లూరి ఇంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

శనివారపుపేట కాజ్‌వే వంతెన నిర్మాణానికి రూ.15 కోట్లు

ఏలూరు,మేజర్‌న్యూస్: తమ్మిలేరు వరద వల్ల ప్రతి సారి ముంపునకు గురై ఏలూరులో రాక పోకలకు ఇబ్బందిగా ఉన్నా శనివారపుపేట కాజ్‌వే వద్ద రూ.15కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు.త్వరలో పనులు చేపడతామని చెప్పారు.పెదపాడు లోయర్ డ్రైన్లు రిపేరు చేస్తే ముంపు ప్రమాదం తప్పుతుందని అడిగారని అలాగేఅన్ని డ్రైన్లు మరమ్మత్తులు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగానికి అభినందనలు..నేను బురదలో దిగాను కాబట్ట అధికారులు కూడా బురదలో దిగారన్నారు. జెసిబీలు ఎక్కాను, ట్రాక్టర్లు కూడా ఎక్కాను బాధితులకు అండగా ఉంటామని భరోసా కల్పించామన్నారు. ప్రజలంతా శభాష్ అనేలాగా ప్రభుత్వ యంత్రాంగం కూడా కృషి చేస్తుందన్నారు. కార్యక్రమం లో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారధి, డా.నిమ్మల రామానాయుడు, ఏలూరు యంపి పుట్టా మహేష్ కుమార్,శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), డా.కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు, కనుమూరి రఘురామ కృష్ణంరాజు,నగర మేయర్ షేక్ నూర్జాహాన్ పెదబాబు,జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, మాజీ శాసనసభ్యులు గన్ని వీరాంజనేయులు, ఘంటా మురళీరామకృష్ణ,రామరాజు సర్.సిఆర్ రెడ్డికళాశాల సంస్థల చైర్మన్ అల్లూరి ఇంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఫోటో ఎగ్జిబిషన్ పరిశీలించిన సిఎం

ఏలూరు,మేజర్ న్యూస్: సిఆర్ఆర్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను సిఎం పరిశీలించారు, అదే విధంగా తడిసి ముద్దయిన వరి కంకులను ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు పరిశీలించారు. అనంతరం భారీ వర్షాలు వరదలు కారణంగా ఏలూరు జిల్లాలో సంబంధించిన వరద నష్టాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వివరించారు.

ఎమ్మెల్యే బడేటి చంటికి అభినందనలు

: సిఎంకు కృతజ్ఞతలు

ఏలూరు,మేజర్‌న్యూస్: కొల్లేరు.తమ్మిలేరు అధికార సమీక్ష నిర్వహించే కార్యక్రమంలోభాగంగా ఏలూరు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తమ్మిలేరు పై ఏలూరు అమీనా పేట వద్ద కాజ్‌వే వద్ద వంతెన నిర్మించాలని ఎమ్మెల్యే బడేటి చంటి కోరారు. అందుకు సిఎం రూ.15 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.అందుకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఎన్‌జిఓల అధ్యక్షుడు చోడగిరి శ్రీనివాస్ ఎమ్మెల్యే బడేటి చంటిని అభినందించారు. ప్రతి వర్షా కాలంలో తమ్మిలేరు పొంగినప్పుడు కాజ్‌వే ని మూసి వేయడం వలన శ్రీరామ్ నగర్,శనివారపు పేట,దుగ్గిరాల ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఎన్నికల సమయంలో ప్రజల కి ఇచ్చిన హామీని నెరవేర్చే క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి అత్యవసరంగా కాజ్ వేకి బదులు గా హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి సుమారు 15 కోట్ల రూపాయలు అవసరం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి దృష్టి కి తీసుకెళ్లిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి). వెంటనే ముఖ్యమంత్రి 15 కోట్ల రూపాయలను తక్షణమే మంజూరు చేసి..టెండర్లు పిలచి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ ని ఆదేశించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి చోడగిరి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం అందుబాటులో ఉంచాలి

- జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్

ఏలూరు, మేజర్‌న్యూస్ : జిల్లా పరిషత్ క్యాంపు కార్యాలయంలో ప్రజా రవాణా సంస్థ అధికారూలతో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మ శ్రీ ప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ కళాశాల, పాఠశాలకు విద్యార్థులకు ప్రతి రోజు క్రమం తప్పకుండ బడి బస్సు సర్వీస్ ను నడిపేలా చూడాలని,పల్లె ప్రాంతం నుంచి వచ్చే పేద విద్యర్థులకు ఈ బస్సు సౌకర్యం మీద ఆధారపడి కళాశాలకు, పాఠశాలకు వచ్చు చున్నారని తెలిపారు.బస్సు సర్వీస్ కు అంతరాయం ఏర్పడితే వేరే బస్సులను ఏర్పాటు చేయాలనీ, అలాగే కొత్త బస్సు స్టాండ్, పాత బస్సు స్టాండ్ పరిసర ప్రాంతాలను పారిశుధ్యం విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి, ఏలూరు ఆర్టీసీ డిపో మేనేజర్ పాల్గొన్నారు.

మంత్రులు పార్థసారథి,డాక్టర్ నిమ్మలను అభినందించిన ముఖ్యమంత్రి

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏలూరు జిల్లాలో వరద నష్టాలను పరిశీలించడానికి బుధవారం జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన ప్రసంగంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర జలవరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు చేసిన విపత్తు నివారణ సహాయక కార్యక్రమాల నిర్వహణపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారిని అభినందించారు. ఏలూరు జిల్లాలో వరద నష్ట నివారణపై జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తంచేస్తూ,నూజివీడు నియోజక వర్గంలో పొంగుతున్న వాగులు వంకలు పరిశీలించి, వరద బాధిత ప్రజలవద్దకు వెళ్లి పరామర్శించి వారి సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి అధికారులకు సూచనలిస్తూ, మరోవైపు విజయవాడలో వరద బాధితులకు సహాయక కార్యక్రమాలలో పాల్గొంటూ అలుపెరుగని నాయకుడిలా ఎంతో బాధ్యత కలిగిన ప్రజాసేవకుడిలా మంత్రి కొలుసు పార్థసారథి పనిచేశారని ముఖ్యమంత్రి కొనియాడారు. ఏలూరు జిల్లాలో వరద నష్ట నివారణలో మంత్రి పార్థసారథి పాత్ర ఎంతో ఉందన్నారు. ప్రజలు కోరుకునేది ఇటువంటి సేవలు చేసే ప్రజాప్రతినిధులనేనని ముఖ్యమంత్రి కితాబిచ్చారు.అదేవిధంగా డాక్టర్ నిమ్మల రామానాయుడు బుడవేరు కరకట్టకు పడిన గండి పూడ్చే పనులు దగ్గర ఉండి, నిద్రాహారాలు మాని, ఎండలో వానలో కష్టపడి పని చేయించారని, గట్టుపైనే భోజనాలు చేశారని చంద్రబాబునాయుడు ప్రశంసించారు .కృష్ణ బ్యారేజ్ మరమ్మతు పనులు కూడా డాక్టర్ నిమ్మల ఎప్పటికప్పుడు దగ్గరుండి స్వయంగా పర్యవేక్షించారని సీఎం అన్నారు.

సిఎం చంద్రబాబుకు విరాళాలు అందించిన ప్రముఖులు

ఏలూరు,మేజర్‌న్యూస్: ఏలూరు జిల్లాలో వరద నష్టాలను పరిశీలించడానికి బుధవారం జిల్లాకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జిల్లాలోని ప్రముఖులు ముఖ్యమంత్రి సహాయనిధికి, రాజధాని నిర్మాణానికి విరాళాలు అందజేశారు. సర్.సి. ఆర్.రెడ్డి కళాశాల సంస్థల సిబ్బంది వరద సహాయక కార్యక్రమాలకు తమ ఒకరోజు వేతనం రూ.20 లక్షల విరాళాన్ని బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి సంస్థల చైర్మన్ అల్లూరి ఇంద్రకుమార్ అందజేశారు. వరద సహాయక చర్యలకు ఏలూరు క్లబ్ 10 లక్షల 116 రూపాయల చెక్కును ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ముఖ్యమంత్రికి అందజేశారు.రాజధాని అమరావతి నిర్మాణానికిగాను చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ 4లక్షల రూపాయల విరాళాల చెక్కును, దెందులూరు మండలంలోని కొవ్వలి గ్రామ మహిళల బృందం సేకరించిన 5 లక్షల రూపాయలు కలిగిన డిబ్బీని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందజేశారు.

తమ్మిలేరు వరద ప్రవాహాన్ని పరిశీలించిన సిఎం చంద్రబాబు

ఏలూరు,మేజర్‌న్యూస్: బుధవారం ఏలూరు విచ్చేసిన ముఖ్యమంత్రి కొత్త బస్టాండు వద్ద తమ్మిలేరు వరద ప్రవాహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిశీలించారు.ఈసందర్భంగా ఇరిగేషన్ ఎస్ ఇ దేవప్రకాష్ ముఖ్యమంత్రికి సమాచారం తెలుపుతూ జిల్లాలో తమ్మిలేరు, ఎర్రకాలువ, కొవ్వాడ లు అనే మూడు మైనర్ ఇరిగేషన్ లు ఉన్నాయని, వీటిలో తమ్మిలేరు 1199 స్క్వేర్ కిలోమీటర్లు క్యాచ్ మెంట్ ఏరియా ఉండగా ఖమ్మం జిల్లా బేతుపల్లి, తొంబూరు దగ్గర నీరు నిండగా అక్కడి నుంచి తమ్మిలేరు 35 కిలో మీటర్ల పొడవునా ప్రవహిస్తూ తమ్మిలేరు రిజర్వాయర్ కు చేరుకుంటుందని వివరించారు.అక్కడి నుంచి 55 కిలో మీటర్ల ప్రవాహంగా ఏలూరు చేరి ఏలూరు నుంచి ఈస్ట్, వెస్ట్ తమ్మిలేరు రెండుగా విడిపోయి కొల్లేరు మీదుగా ఉప్పుటేరులో కలుస్తుందని ముఖ్యమంత్రికి వివరించారు.

ముఖ్యమంత్రివెంట రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి డా. నిమ్మల రామనాయుడు, ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్, ఏలూరు, దెందులూరు శాసనసభ్యులుబడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ,జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్,నగర మేయర్ షేక్ నూర్జాహాన్ ఉన్నారు.

శభాష్ ఏలూరు జిల్లా యంత్రాంగం

: సిఎం చంద్రబాబు

ఏలూరు,మేజర్ న్యూస్: జిల్లాను ఉత్తేజంగా పరిగెత్తిస్తున్న యువ అధికారులు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్.. ప్రభుత్వయంత్రాంగానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు.. వాస్తవానికి ఏలూరు జిల్లా కలెక్టర్, ఎస్పీ సహా జిల్లా లోని ప్రతి ఒక్క అధికారి సిబ్బంది ఈ వరదల్లో విశేష కృషి చేశారని చెప్పవచ్చు. కొల్లేరులో ఔట్ ఫాల్ డ్రయిన్ అయిన ఉప్పుటేరు బ్రిడ్జి వద్ద నీరు వెళ్ళటానికి అవకాసం లేదని తెలిసిన మరుక్షణమే జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ యుద్ధప్రాతిపదికన ఆపరేషన్ ఉప్పుటేరు ప్రారంభించారు. వరదల్లో ఎవరికి ఎలాంటి ప్రాణ నష్టం కలగకుండా శ్రమించారు. నూజివీడు పెద్ద చెరువు గండి పడినప్పుడు ఎస్పీ చూపిన చొరవ నిజంగా అభినందనీయం. ఒకవేళ అదే కనుక జరగకపోయి ఉంటే, బయటకు పోయే దారి లేక వరద నీరు కొల్లేటి లంక గ్రామాలను మరింతగా ముంచేది. మరోవైపు సహాయక శిబిరాల్లో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడటంలో సఫలం అయ్యారు. ఆఖరికి మంగళవారం రాత్రి వరకు ముఖ్యమంత్రి వేరే జిల్లాకు వెళు న్నారని షెడ్యూల్ వచ్చింది. కానీ బుధవారం తెల్లవారుజామున ముఖ్యమంత్రి పర్యటన ఆకస్మికంగా ఏలూరుకు మారింది, వెంటనే జిల్లా యంత్రాంగం మొత్తం అలెర్ట్ అయ్యి ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వరద బాధితుల కోసం సిపిఐ విరాళాల సేకరణ

ఏలూరు,మేజర్ న్యూస్: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు రాయల్ టీ సెంటర్ నుండి ఆర్ ఆర్ పేట మెయిన్ రోడ్డు నందు రెండవ రోజు విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ ఏ విపత్తు సంభవించినా చైతన్యవంతమైన ఆలోచలతో విజయవాడ ప్రజలు స్పందించి సహాయం చేసే వారు అటువంటి విజయవాడ నగరంలో బుడమేరు వరదల వల్ల మూడున్నర లక్షల మంది గత పది రోజులుగా వరదల కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలందరి భాగస్వామ్యం కోరుతూ సిపిఐ రాష్ట్ర సమితి రాష్ట్ర వ్యాప్తంగా విరాళాల సేకరణ కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో ఏలూరు ఆర్.ఆర్. పేటలో జరుగుతున్న కార్యక్రమంలో ప్రజలంతా విరివిగా విరాళాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పిలుపులో భాగంగా ఏలూరు జిల్లా వ్యాప్తంగా విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా ఏలూరు నగరంలో ప్రజలంతా విజయవాడ వరద బాధితులకు అండగా నిలబడి విరాళాలు ఇవ్వడం ద్వారా బాధితులను ఆదుకోవాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు,జిల్లా కార్యవర్గ సభ్యురాలు కొండేటి బేబి ,సిపిఐ ఏలూరు సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, ఏలూరు ఏరియా కార్యవర్గ సభ్యురాలు మావురి విజయ, ఎమ్.ఎ.హకీమ్, లక్ష్మి ,భవాని,శాయన అభిలాష్ కుమార్, గ్రంథి నాగ రవి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మల్లవరం లంకలో కుళాయి చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే

నరసాపురం రూరల్,మేజర్ న్యూస్ : మండలంలోని మల్లవరం లంక గ్రామంలో కొళాయి చెరువు, పంప్ హౌస్‌ను శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ బుధవారం పరిశీలించారు. పంప్ హౌస్ లోకి వర్షం నీరు వెళ్లడంతో ఇబ్బంది అవుతుందని, దీనివల్ల పంపు మోటార్లు కలిపోతున్నాయని ఎమ్మెల్యే నాయకర్‌కు స్థానిక ప్రజలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ కుళాయిచెరువు చుట్టు తూడును తొలగించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు సురక్షితమైన మంచి నీరు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో బందేల రవీంద్ర, వలవల నాని,గంటా కృష్ణ ,కుసుమ కిరణ్, సంధి నర్సింహారావు, మాణిక్యాలారవు, తంగేళ్ల నాగేశ్వరరావు,చిట్టీనీడి వెంకటేశ్వర్లు, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాలు పరిశీలించిన ఎమ్మెల్యే కామినేని

కైకలూరు,మేజర్ న్యూస్: గత పది రోజులుగా భారీ వర్షాల వల్ల కైకలూరు పట్టణంలోని వరద ముంపుకు పోయిన ప్రాంతాలు 1వ వార్డు కొత్తపేట, 2వ వార్డు, 3వ వార్డు, దాన గూడెం వైయస్సార్ కరకట్ట ప్రాంతాల్లో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అధికారులతో కలిసి పర్యటించారు. కామినేని మాట్లాడుతూ నీటిలో మునిగిన ప్రతి ఇంటికి అష్టపరిహారం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ విషయంపై స్పందించిన అధికారులు వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ మహమ్మద్ జానీ, మాల్యాద్రి, పూల రామచందర్రావు (రాజి) కొల్లి బాబి, మేడూరి నాంచారయ్య, గరికపాటి రాంబాబు,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో నివాసం ఉండాలి

– జిల్లా జాయింట్ కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి

యలమంచిలి,మేజర్న్యూస్ : మండలం కనకాయలంకలో కాజ్ వే వరద ఉధృతిని పరిశీలించి, ప్రజలతో మాట్లాడి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేసారు.కనకాయ లంక గ్రామంలోపర్యటించి ప్రజలతో మాట్లాడి జిల్లాజాయింటు కలెక్టరు ధైర్యం చెప్పారు.అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, కాచి చల్లార్చిన త్రాగునీరును మాత్రమే తాగాలని ప్రజలకు సూచించారు. మెడికల్ క్యాంపు,అంగన్వాడి సెంటరును పరిశీలించారు. పడవ మీద,మోటారు సైకిల్ మీద,కాలినడకన జిల్లా జాయింటు కలెక్టరు ప్రయాణిస్తూ సుడిగాలి పర్యటన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనకాయలంక నుండి చాకలి పాలెం మీదుగా కోనసీమ జిల్లా వెళ్ళుటకు నాలుగు పడవలు ఏర్పాటు చేశామని, ఉచితంగా ప్రయాణం చేయవచ్చునని అయితే అవసరాన్ని బట్టిరాకపోకలు చేయాలన్నారు. సామర్థ్యం మించి జనం ఎక్క వద్దని, ఉదయం 6 గంటల సాయంత్రం 6 మాత్రమే పడవలు నడపాలని, ప్రతి పడవమీద ఒకఉద్యోగి తప్పనిసరిగా ఉండేలాచూడాలనిఅధికారులకు ఆదేశించారు. బయట పడవలు ఉపయోగించ వద్దని, అటువంటి పడవలు ఉన్నచో మత్స్య శాఖ ఆధీనంలోకి తీసుకోవాలన్నారు.లంకగ్రామాలలో అధికారు లకు, సిబ్బందికి షిఫ్టులు ప్రకారం ప్రత్యేక విధులు కేటాయించామని, క్షేత్రస్థాయిలో ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితిని గమనిస్తూ, అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎటువంటి ఫిర్యాదు వచ్చినా శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. జిల్లా జాయింటు కలెక్టరు ఇంచార్జి తహశీల్దారు బాజీ సత్యనారాయణ, మత్స్యశాఖ అధికారి ఏ.డి.ఏడుకొండలు,మండల వివిధ శాఖల అధికారులు, గ్రామ సర్పంచులు తాళ్ళ నాగరాజు, మద్దా శ్రీనివాసరావు, వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి రూ.10 వేలు ఆర్థిక సహాయం

నర్సాపురం రూరల్,మేజర్న్యూస్: మండలంలోని రుస్తుం బాధ పంచాయతీ మంగళ గుంట పాలెంకు చెందిన గోరింకల ఆలివర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలయ్యారు. పట్టణంలో ని మొగల్తూరు రోడ్లో ప్రమాదం జరిగింది. ఎంపీపీమైలబత్తుల సోనీ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలకు చెందిన సభ్యులు సేకరించిన రు10 వేలను ఎంపీపీ చేతుల మీదుగా బాధితునికి అందజేశారు. మానవతా దృక్పథంతో కొంతమంది సభ్యులు ఈ సొమ్మును సమకూర్చారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మైలాబత్తుల శ్రీను, వర్ధనపు సుధాకర్, బండారి పెద్దిరాజు, పాలపర్తి రమేష్,పిల్లి నవరత్నం,తిరుపతి దేవిప్రాజు,మీసారపు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

25వ వార్డులో పర్యటించిన చైర్ పర్సన్

నరసాపురం,మేజర్న్యూస్: పుర పాలక సంఘ చైర్‌పర్సన్ బర్రెవెంకట రమణ బుధవారం 25వ వార్డులో పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ముంపునకు గురిఅయిన కంభాల వారి వీధి ప్రాంతము నందు ఉన్న నీటిని వెంటనే మోర్టర్లు ఏర్పాటు చేసి డి-వాటరింగ్ చేయవలసినదిగా అధికారుల నాదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా బ్లిచింగ్, ఆయిల్ బాల్స్ వేయవలసినదిగా శానిటేషన్ అధికారులను ఆదేశించిన్నారు. అనంతరం అదే వార్డ్‌లో ఆదర్శ నగర్ నందు పైపు లీకేజు పనులను పరసిలించినారు .ఈ కార్యక్రమంలోవార్డు కౌన్సిలర్‌యర్రా ఉమాశ్రీనివాసరావు, బిశంకర్, బళ్ళచందు,బళ్ళ ఈశ్వరరావు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణంలో పనులు పరిశీలించిన కమిషనర్

నర్సాపురం,మేజర్ న్యూస్ : మున్సిపల్ కమిషనర్ యం అంజయ్య 15 వార్డు బరియల్ గ్రౌండ్ నందు జెసిపితో శుభ్రం చేయించారు .అనంతరం 2 వార్డు పొన్నపల్లి ప్రాంతమంతా గోదావరి వరద ఉధృతికి నీరు చేరకుండా మోటార్లతో తొడించేపనులను పర్యవేక్షిం చారు.బుధవారం జరిగినఈకార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షలకు పుస్తకాలు వితరణ

పాలకొల్లు,మేజర్ న్యూస్: నవోదయ ఎంట్రన్స్ పరీక్షలో విద్యార్థులు అర్హత సాధించి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని ప్రముఖదాత శ్రీఖకొల్లు కామేశ్వరరావు మైధిలి దంపతులు అన్నారు. బుధవారం పాలకొల్లు పట్టణ పరిధిలోని జివి ఎస్పి ఆర్ఎం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు శ్రీఖకొల్లు కామేశ్వరరావు మైధిలి దంపతులుచే నవోదయ ఎంట్రన్స్ బుక్స్ ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈపంపిణీ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి కామేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు తమ వంతు సహకారం ఎప్పటి కప్పుడు అందిస్తున్నామన్నారు.భవిష్యత్తులోకూడాపాఠశాల విద్యార్థు లకు, పాఠశాల అభివృద్ధికి ఎలాంటి అవసరం ఉన్నా తప్పకుండా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పి.ఎం.సి చైర్మన్ కరణం పాపారావు, వైస్ చైర్ పర్సన్ సున్నం కళ్యాణి, ప్రధానోపాధ్యాయులు భవానీప్రసాద్ రాయపూడి. విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ సింగం పట్టాభికి నివాళులర్పించిన వడ్డీ

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన గిరిజన రత్న సీనియర్ కౌన్సిలర్ సింగం పట్టాభి చిత్రపటానికి ఏపీ అప్సడా మాజీ వైస్ చైర్మన్ వైసిపి నాయకులు వడ్డీ రఘురామ్ నాయుడు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింగం పట్టాభి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనతోపాటు వైసిపి నాయకులు ముత్యాల ఆంజనేయులు, గొర్రెల శ్రీను, పునుకుమాటి శేషులత, రాజమహేంద్రవరపు లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నేత నాయుడును కలిసిన సంక్షేమ శాఖ అధికారులు

నర్సాపురం, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు ని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఏడవ వార్డులోని నాయుడు నివాసానికి చేరుకుని పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ వసతి గృహాల వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వరద బాధితులకు 3ఎఫ్ ఇండస్ట్రీ వారి ఆర్థిక సహాయం

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: ఎమ్మెల్యే బొలిశెట్టి నివాసంలో 5లక్షల చెక్కును 3ఎఫ్ ఇండస్ట్రీ హెచ్ఆర్ జనరల్ మేనేజర్ జున్నూరు జనార్ధన్ ఎమ్మెల్యేకు అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి మాట్లాడుతూ వరద బాదితులకు ఆపన్నహస్తం అందించిన 3ఎఫ్ ఇండస్ట్రీ వారికి ఎమ్మెల్యే బొలిశెట్టి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. వరద బాధితులకు 3ఎఫ్ యాజమా న్యం తరపున ఇటీవల ఆహారం పంపిణీ నిర్వహించిన 3ఎఫ్ ఇండస్ట్రీ ప్రస్తుతం మరో 5లక్షలు సీఎం సహాయనిధికి అందించడంపై అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా 3ఎఫ్ అధినేత ఓపీ గొయంక వారి సహాయ సహకారాలతో వరద బాధితులకు ఐదు లక్షలు చెక్కు అందజేశామని హెచ్ఆర్ జనరల్ మేనేజర్ జున్నూరు జనార్ధన్ అన్నారు. ఇదే తరహాలో రాబోయే రోజుల్లో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపడమతామని జనార్ధన్ తెలిపారు. ఎమ్మెల్యే బొలిశెట్టి, జనార్ధన్‌తో పాటుగా జనసేన నాయకులు పాలూరి వెంకటేశ్వరరావు, 3ఎఫ్ మేనేజర్ శ్రీనివాస రెడ్డి తదితరులు ఉన్నారు

పశువుల దాణా పంపిణీ

మండవల్లి,మేజర్న్యూస్:వరదలు కారణ ంగా కొల్లేరు పొంగి, మండవల్లి మండల లోని లంక గ్రామాల ప్రజలు నీట మునిగి ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే.ఐతే ఇదే వరద వల్ల ముగా జీవల పరిస్థితి ఇంకా దయనీయంగా తయారైంది. తినడానికి ఆహారం లేక, వరద నీటిలో అనేక అవస్థలు పడ్తున్నాయి. మండవల్లి మండలంలోని సుమారు 13 గ్రామాలలోని 2500 పశు వులు మేత కొరతతో ఇబ్బంది పడ్తున్నాయి అని, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కైకలూరు నియోజకవర్గ శాసన సభ్యులు కామినేని శ్రీనివాస్ తక్షణ చొరవతో 25 మెట్రిక్ టన్నుల పశువుల సంపూర్ణ దాన పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఇందులో భాగంగా ఈరోజు పులపర్రూ లో చింతపాడు మరియు కొవ్వడాలంక సర్పంచ్లు సమక్షంలో దాణా పంపిణీ కార్యక్రమం జరిగింది.కాబట్టి ఈ లంక గ్రామాలలోని పశు పోషకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మండవల్లి ప్రాంతీయ పశు వైద్యశాల సహాయక సంచాలకులు డి.వి.వర ప్రసాద్ తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య శాస్త్ర చికిత్సకులు, పశు వైద్య శాల చింతపాడు,చావలిపాడు మరియు కనుకొల్లు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి నిర్మలమ్మ సహకారంతో స్వదేశం చేరగలిగాం

– ఏజెంట్ల చేతిలో మోసపోయిన మహిళలు వెల్లడి

నరసాపురం,మేజర్న్యూస్: బతుకుదెరువు కోసం ఖతార్ దేశంవెళ్లి ఏజెంట్ల చేతిలో మోసపోయి బుధవారం ఇద్దరు మహిళలు నరసాపురం చేరుకున్నారు. పట్టణానికి చెందినఉండవల్లి రామలక్ష్మి, వాటాల విద్యాలత స్థానిక ఏజెంట్ బొమ్మిడి కొండాలమ్మ మాటలు నమ్మి మూడు నెలల క్రితం దోహా కతర్ వెళ్లారు. కొండాలమ్మకు తోడు మరో ఇద్దరు ఏజెంట్లు కలిపి ఈ మహిళలు ఇద్దరినీ మోసం చేశారు. ఆ దేశంలో ఒక గదిలో బంధించితిండి లేకుండా, బయటకు వెళ్ళనవ్వకుండా హింసలకు గురి చేశారు. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వ్యక్తిగత కార్యదర్శి పేరాల మోహన్ దృష్టికి కుటుంబ సభ్యులు తీసుకువచ్చారు. వెంటనే మోహన్ నిర్మలా సీతారామన్ కు విషయం చెప్పడంతో ఇండియన్ అంబాసి ద్వారా ఆ దేశంలోని అంబసీ కార్యాలయానికి మెసేజ్ పంపించారు.

వెంటనే స్పందించిన అక్కడ పోలీసులు మహిళలను బంధించిన ప్రాంతాన్ని కనుగొని వారిని ఇండియా అంబసీ కార్యాలయానికి అప్పజెప్పారు. బుధవారం నరసాపురం చేరుకున్నారు. ఈ సందర్భంగా పేరాల మోహన్ నివాసంలో వారు విలేకరులతో మాట్లాడారు. మా పరిస్థితిని గమనించి నిర్మలమ్మ వెంటనే స్పందించారని, ఆమె లేకపోతే మేము స్వదేశం చేరే వారము కాదని, మూడు నెలల పాటు వారు పడ్డ కష్టాలను వివరించారు. మోసగించిన ఏజెంట్లపై కేసులు పెట్టాలని, ఇండియా రావడానికి సహకారం అందించిన నిర్మలమ్మకు, పేరాల మోహన్‌కు మా కుటుంబాల రుణపడి ఉంటాయని వారన్నారు. ఈ సమావేశంలో శశి, నంద్యాల బాబుతదితరులు పాల్గొన్నారు.

శంకర్ కంటి ఆసుపత్రితో ఏపీ నిట్ అవగాహన ఒప్పందం

తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్: నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) విశాఖపట్నానికి చెందిన ప్రముఖ శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రితో అవగాహన ఒప్పందం (ఎం.ఓ.యూ) చేసుకుంది. హైదరాబాదులోనిఐఐటీలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ బిఎస్.మూర్తి, శంకర్ కంటి ఆసుపత్రి డైరెక్టర్ సిక్యూఐ అండ్ రీసెర్చ్ డాక్టర్ టి.రవీంద్ర సంతకాలు చేసి ఒకరికొకరు మార్చుకున్నారు. దీనిని కృత్రిమ మేధస్సు సహాయంతో ముందుగానే కనుగోనేందుకు ఏపీ నిట్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఆచార్యుడు డాక్టర్ శ్రీ ఫణికృష్ణ కర్రి ఆధ్వర్యంలో పరిశోధనలు జరుగుతున్నాయి.నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ బిఎస్.మూర్తి మాట్లాడుతూ శంకర్‌కంటిఆసుపత్రికిచెందిన వైద్యాధికా రులు,నిట్ ఆచార్యులు, పరిశోధన విద్యార్థులు ఒకరి ఆలోచనలను మరొకరు పంచుకోవడంతో పాటు పరికరాలను ఉపయోగించుకు నేందుకు ఈ అవగాహన ఒప్పందం ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. సంస్థలో చదువుకుంటున్న విద్యార్థుల పరిశోధనలు, ఇంటర్న్ షిప్, ప్రాంగణ ఎంపికలు, ప్రాజెక్టుల అభివృద్ధి నిమిత్తం ఇప్పటివరకు పలు కంపెనీలు, విద్యాసంస్థలతో కలిపి మొత్తం 28 అవగాహన ఒప్పందాలు చేసుకోగా,తాజాగా చేసుకున్న ఒప్పందం 29వదని వివరించారు. ఈ కార్యక్రమంలో నిట్ డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జిఆర్కే శాస్త్రి, ఆచార్యులు డాక్టర్ శ్రీ ఫణీకృష్ణ కర్రి,శంకర్ కంటి ఆసుపత్రి మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ పి.కృష్ణ ప్రసాద్, రెటీనా సర్వీసెస్ విభాగాధిపతి డాక్టర్ టి కృష్ణ, జనరల్ మేనేజర్ కే.రాధాకృష్ణన్,డీజీఎం ఏ.రమేష్ కుమార్ పాల్గొన్నారు.

గ్రా నేతృత్వంలో రోగులకు పండ్లు,బిస్కెట్లు, బ్రెడ్ పంపిణీ

ఆగిరిపల్లి,మేజర్ న్యూస్: ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం "గ్రా"(గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ అసోసియేషన్) నాలుగవ వార్షికోత్సవ వేడుకలను బుధవారం మండల కేంద్రమైన ఆగిరిపల్లిలో జిల్లా చైర్మన్ నంజం రామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విచ్చేసిన రోగులకు, వైద్య సిబ్బందికి పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు.

కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గ్రా జాతీయ ప్రధాన కార్యదర్శి పత్తిపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ గ్రా వ్యవస్థాపక అధ్యక్షులు కాసల కోనయ్య ఆదేశాలనుసారం అన్ని రాష్ట్రాలలో గ్రా వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆధ్వర్యంలో రాధా రైస్ మిల్ యజమాని తవ్వా మురళీధర్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి వైద్యురాలు షేక్ నజ్మా, కోస్తా ఆంధ్ర రీజనల్ లీగల్ అడ్వైజర్ రానిమేకల సత్యనారాయణ, రీజనల్ మీడియాచైర్మన్ ఎస్.ఎస్. బాబు, జిల్లా సలహాదారుడు ముసునూరి సతీష్ కుమార్, జిల్లా కార్యదర్శి పలగాని వెంకట కోటేశ్వరరావు, జిల్లా ఎంప్లాయిస్ వింగ్ చైర్మన్ తాడిశెట్టి నారాయణ, జిల్లా బీసీ సెల్ చైర్మన్ మొగసాటి శివశంకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

చిన్నకారు ఆక్వా రైతులని ఆదుకోవాలి

మండవల్లి, మేజర్ న్యూస్: గత వారం రోజులుగా కొల్లేరు వరద ముంచేయడంతో చెరువులు, ముంపుకు గురవటం,కట్టలకు గండ్లు పడటం జరిగింది.వాటిని కాపాడుకునేందుకు రాత్రింబవళ్లు చెరువుల వద్ద ఉండి,గండ్లు పూడ్చుకుంటూ చెరువుల కట్టలను మట్టి బస్తాలతో అడ్డు వేయటం,కర్రలు పాతి చుట్టూ వలలు కట్టి చేపలు,రొయ్యలు కొట్టుకుపోకుండా చిన్నకారు ఆక్వా రైతులు కంటి మీద కునుకు లేకుండా కాపాడుకుంటున్నారు. ఒక రకంగా చెప్పాలంటే చెరువులలోని సరుకు పోకుండా ఉండేందుకు ఒక యుద్ధమే చేశారు.నాలుగైదు రోజులుగా ఆందోళనతో ఉన్న రైతులు మంగళవారం ముంపు నిలకడగా ఉండటం,బుధవారం రెండు అంగుళాలు తగ్గుముఖం పట్టడంతో ఊపిరి పీల్చుకున్నారు. చెరువులు మునిగినప్పటికీ చెరువుల చుట్టూ వలలు కట్టి తొక్కి పెట్టినప్ప టికీ, వలలను తాబేళ్లు,పాములు, ఎలుకలు తదితరాలు వలలను కొరికేసి రంధ్రాలు పెట్టడంతో చెరువుల్లోని చేపలు,రొయ్యలు కొంతమేర బయటకు వెళ్ళి పోయాయయి.ఏ చెరువులో ఎంత పోయింది,

ఎంత ఉంది అనేది వలవేస్తే గాని తెలియని పరిస్థితి. మండవల్లి మండలంలోని ఇంగిలీపా కలంక, మణుగూరు, కొ వ్వాడలంక,పెనుమాక లంక తదితర గ్రామాల్లోని ఆక్వా రైతులు ముఖ్యంగా సన్న,చిన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోయారు.

దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మత్తులు

– ఎమ్మెల్యే బాలరాజు ఆదేశాలతో కదలిన కూటమి నాయకులు

జీలుగుమిల్లి,మేజర్న్యూస్: మండలంలోని కామయ్య పాలెం గ్రామంలోని పెద్ద చెరువు పొంగి వరద నీరు బొత్తప్ప గూడెం వెళ్లే రహదారిపై ప్రవహించడంతో రహదారి ప్రయాణించేందుకు వీలులేకుండా దెబ్బతింది. దీనిపై స్పందించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశాల మేరకు ట్రాక్టర్ తో మట్టి త్రోలించి జెసిబి తో కూటమి నాయకులు రోడ్డుకు మరమ్మతులు చేయించినట్లు పేర్కొన్నారు. మరమత్తులపై బోత్తప్పగూడెం గిరిజనులు సంతోషం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు బండారు అనిల్ కుమార్, మడకం మల్లేష్, సిరిబత్తుల స్వామి, కట్టం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రామన్నపాలెం కాలనీలో అన్న సమారాధన

జీలుగుమిల్లి,మేజర్న్యూస్: గణపతి పంచరాత్ర ఉత్సవాలలో భాగంగా బుధ వారం జీలుగుమిల్లిలోని రామన్నపాలెం కాలనీలో శ్రీ లక్ష్మీ గణపతి యూత్ ఆధ్వర్యంలో మహా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము విచ్చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కార్యక్రమానికి సహకరించిన దాతలకు గ్రామస్తులకు అధికారులకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

అలాగే గురువారం జరగబోయే గణేష్ నిమజ్జన కార్యక్రమంలో గ్రామస్తులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. గణేష్ ఉత్సవాలను నిబద్ధతతో నిర్వహించిన రామన్నపాలెం యూత్ సభ్యులను గ్రామ స్తులు పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షుడు కోలా మధు, జనసెన నాయకులు గ్రామ పెద్దలు, వినాయక మండపాల గణేష్ యూత్ సభ్యులు, రామన్నపాలెం యూత్, భక్తులు,గ్రామస్తులు,వర్తక సంఘాలు,గౌడ్ యూత్, తాటాకులగూడెం యూత్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీల వర్గీకరణ, క్రీమీలేయర్‌కు వ్యతిరేకంగా మాల ఉద్యోగుల వినతి

ఏలూరు,మేజర్‌న్యూస్ : రాజ్యాంగానికి విరుద్ధమైన రాజకీయ ప్రేరణతో సుప్రీం కోర్టు ఎస్సీ ఎస్టీ వర్గీకరణ క్రిమిలేయర్ తీర్పునకు వ్యతిరేకముగా ఈ నెల 11న భారత దేశ వ్యాప్త ప్రతిఘటన నిరసన ఉద్యమంలో భాగంగా మాల ఎంప్లాయిస్ కాన్స్టిట్యూషన్ ప్రొటెక్షన్ ఫోర్స్,ఏలూరు జిల్లా జిల్లా కలెక్టర్‌కి విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది. ముందుగా పాత బస్టాండ్ వద్ద ఉన్న బోధిసత్వ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించిన తర్వాత నేరుగా కలెక్టర్ కార్యాలయమునకు చేరుకొని, అందుబాటులో ఉన్న ఏవోకి విజ్ఞాపన పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ,సమతా సైనిక దళ్ రాష్ట్ర అధ్యక్షులు బేతాళ సుదర్శనం, మాల మహానాడు అధ్యక్షులు దాసరి రమేష్,ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు టిఎన్డివి ప్రసాద్, బేతాళ నాగరాజు,పీవీ సుబ్బారావు,వెంకటేశ్వర్లు, ములగల బెన్హర్, కరమా ఆనంద్ కుమార్, ములగల బెనహర్, గొర్రె రాజా రావు కాటం విలియమ్ బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు సంఘం పాస్టర్ ఎడ్ల లాజర్ మృతి

ముదినేపల్లి,మేజర్ న్యూస్ : సుమారు నాల్గు దశాబ్దాల పాటు పాస్టర్‌గా ముదినేపల్లి గ్రామంలో సువార్త పరిచర్య చేసి అందరికీ సుపరిచితమైన పాస్టర్ ఎడ్ల లాజర్ (70) మంగళవారం ఆసుపత్రిలో కన్నుమూశారు. సుమారు 60 సంవత్సరముల క్రితం గుంటూరు జిల్లా నుండి సువార్త పరిచర్యను పెదపాలపర్రులో పరిచర్య చేస్తూ వచ్చారు. అక్కడ పాస్టర్‌గా పనిచేస్తూ ముదినేపల్లిలో పరిచర్య చేస్తూ వి రావిగుంట , పెదగొన్నూరు గ్రామాల్లో సేవ కొనసాగిస్తున్నారు. అస్వస్థతకు గురైన లాజరును కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్చగా ఆయన తుదిశ్వాస విడిచారు. ఇతనికి నలుగురు కుమారులు ,కుమార్తె కలరు. ఈ సమాచారం తెలుసుకున్న వివిధ సంఘాలకు చెందిన పాస్టర్లు కుటుంబ సభ్యులను పరామర్శించి భౌతిక కాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

వరద ప్రాంతాల్లో ఎంపీడీవో పర్యటన

– పునరావాస కేంద్రాలకు రావాలని ప్రజలకు విజ్ఞప్తి

భీమడోలు,మేజర్‌న్యూస్: భీమడోలు మండలంలో తాజాగా వరద నీరు కోరుకొల్లు గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలకు చేరింది. ఆ ప్రాంతంలోని బద్రి కోడు ఆవాస ప్రాంతం వద్ద మంగళవారం రాత్రి నుంచి ప్రారంభమైన వరద బుధవారం ఉదయం నాటికి గ్రామంలోని రోడ్లపైకి చేరింది. రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి.. వరద నీట మునిగిన మోటార్ వాహనాలు పాడయ్యాయి. ఈ నేపథ్యంలో వరద ప్రభావాన్ని పరిశీలించేందుకు భీమడోలు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి తన సిబ్బందితో హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. వరద నీటిలోనే నడుచుకుంటూ ప్రతి వీధి తిరిగారు. ఈ సందర్భంగా స్థానికులు వరద ప్రభావం పెరిగితే ఇళ్లలోనికి నీరు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.

ఈ సందర్భంగా గుండుగొలను గ్రామంలో, కోరుకొల్లు సచివాలయం కార్యాలయాలను పునరావాస కేంద్రాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామస్తులను తరలించేందుకుఒక ట్రాక్టర్‌ను సిద్ధం చేశారు. పునరావాస కేంద్రాల్లో అన్ని ఏర్పాటు చేసినట్లు ప్రజలకు చెప్పారు. ఇక గ్రామస్తులు సైతం వరద నీరు మరింతగా పెరిగితే తప్ప తాము పునరావాస కేంద్రాలకు కేంద్రాలకు వెళ్ళమని స్పష్టంచేశారు. మల్లవరం గ్రామంలో వద్ద వరద తాకిడిని తట్టుకునేందుకు తమ ఏర్పాటు చేసిన గ్రావెల్ బస్తాల గట్టు సత్ఫలితాలను ఇచ్చిందన్నారు.బుధవారం ఉదయం నుంచి ఆ ప్రాంతంలో వరద తగ్గు ముఖం పట్టిందని తెలిపారు. ఇదే క్రమంలో కొల్లేరు సరస్సు ప్రాంతంలో గల పూళ్ళ గ్రామపంచాయతీ పరిధిలోని సాయంపాలెం ఆవాస ప్రాంతాన్ని పరిశీలించినట్లు తెలిపారు. కొల్లేరు లోనికి గోదావరి కాలువ వరద నీరు తరలించే కోడు బఫర్ జోన్ పరిధికి మించి ప్రవహిస్తున్నట్టు గమనించామన్నారు.ఆ తర్వాత పూళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు.అక్కడ వరద బాధితుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య సౌకర్యాలను పరిశీలించారు.

నిర్వాసితుల ముంగిట వరద కష్టాలు

– నీట మునిగిన గృహాలు
– కొనసాగుతున్న రెండవ ప్రమాద హెచ్చరిక
– సురక్షిత ప్రాంతాలకు వరద బాధితులు

వేలేరుపాడు,మేజర్‌న్యూస్ : ఉగ్ర గోదావరి బుధవారం ఉదయం 50.08 అడుగులకు చేరుకొని సాయంత్రానికి ఒక్క అడుగు మాత్రమే వరద తగ్గింది.భద్రాచలం వద్ద49.06 అడుగుల వద్ద గోదావరి ఉరకలేస్తుంది.మంగళ వారం అర్ధరాత్రి అనేక గృహాలకు వరద చేరుకోవడంతో వరద పీడిత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లారు.శబరి,గోదావరి నదులు అతి నెమ్మదిగా తగ్గుతూ ఉధృతంగా రెండవ ప్రమాద హెచ్చరిక స్థాయిలో ప్రవహిస్తున్నాయి.భద్రాచలం వద్ద 48 అడుగులకు రెండు,మూడు పాయింట్లు తగ్గినట్లైతే రెండవ ప్రమాద హెచ్చరిక ఉపహరించుకునే వీలుంది.గోదావరిఉపనదులు ఇంద్రావతి, కిన్నెరసాని,శబరి నిలకడగా ప్రవహిస్తున్నాయి. రుద్రం కోట గ్రామంలో సుమారు 20 గృహాలు నీట మునిగాయి.కిటికీ ఎత్తు వరకు గృహాలకు వరద చేరింది.వరద బాధితుల సామాగ్రిని సమీప మెరక ప్రాంతాలకు తరలించారు. అలాగే వేలేరుపాడు సంత బజారులో ఉన్న గృహాలకు అర్ధ రాత్రి గోదావరి వరద చేరడంతో బాధిత కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వరద కష్టాలు భరించలేక బాధితులు కన్నీళు పెట్టు కుంటున్నారు.తమ ఇళ్ళు ,వాకిలి వదిలి పెట్టీ రాత్రి వేళల్లో దోమల దాడికి తట్టుకోలేక సరైన నిద్రాహారాలు లేకుండా నరకం అనుభవించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమకు న్యాయ బద్ధంగా అందించే ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఇకనైనా చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.రెండు రోజులుగా సుమారు30గ్రామాలు జల దిగ్బంధంలోనే ఉన్నాయి. మండలంలోని 7గ్రామ పంచాయితీల పరిదిలో రోడ్లపైకి రెండవ రోజు కూడా వరద చేరి ఉండటంతో ఎక్కడి ప్రజలు అక్కడే మెరక ప్రాంతాలకు చేరి బిక్కు బిక్కు మంటూ కాలం వెళ్ళ దీస్తున్నారు. వరద సహాయక అధికార బృందం ఇంజన్ పడవ సహాయంతో బుధవారంరుద్రం కోట గ్రామానికి చేరుకొని గ్రామస్తులకు ధైర్యం చెప్పారు. డ్వామా పీడీ రాము,ఆర్డీఓ అద్దయ్య,తహసీల్దార్ చల్లన్న దొర, యంపిడీఓ సూర్యనారాయణ మూర్తి, ఈఓ ఆర్ డీ శ్రీహరి,డీయల్ పీఓ హస్మరుల్లా,డీయస్ఓ రాజు గ్రామస్తుల సమస్యలుఅడిగి తెలుసు కున్నారు.నిత్యావసర వస్తువులు,దోమ తెరలు,కొవ్వొత్తులు అందించాలని గ్రామస్తులు కోరడంతో గురువారం పడవ సహాయంతో పంపిస్తామని తెలిపారు. గ్రామంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు.అన్నీ రకాలసూది మందులను అందుబాటులో ఉంచాలని డ్వా మా పీడీ రాము హెల్త్ అధికారులను సూచించారు.

వరద ముంపులోనే వరి చేలు

– అన్నదాతలకు తీవ్ర నష్టం

– కొల్లేరు వరద ముంపుతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

ఏలూరు రూరల్,మేజర్ న్యూస్: భారీ వర్షాలకు, కొల్లేరు వరద వలన పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీని వాస్ కోరారు. మంగళవారం ఏలూరు రూరల్ మండలంలోని జాలిపూడిలో కొల్లేరు వరద ముంపు గురైన వరి పంట పొలాలను రైతు సంఘం నాయకులు పరిశీలించారు. పంట నష్టం వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. పంటలు ముంపున గురై పంట కుళ్ళిపోయి తీవ్రంగా నష్టపోయామని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ భారీ వర్షాలకు జిల్లాలో వేలాది ఎకరాలలో పంటలు ముంపునకు గురై అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏలూరు, పెదపాడు,మండవల్లి, ముదినేపల్లి, నూజివీడు, ముసునూరు, నిడమర్రు, జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం తదితర మండలాల్లో వరి, పత్తి, మిర్చి, ఉద్యాన పంటలకు నష్టం జరిగిందని వివరించారు.పంట నష్టాలను వెంటనే నమోదు చేసి నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల నాయకులు తిరుపతి రంగారావు, పలువురు రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతుల రుణాలు మాఫీ చేయాలి

– వరికి ఇన్ పుట్స్ సబ్సిడీ పెంపు పట్ల రైతు సంఘం హర్షం

ఏలూరు,మేజర్ న్యూస్: భారీ వర్షాలు వరదల వల్ల పంటలు నష్టపోయిన రైతులు, కౌలు రైతుల పంట రుణాలు మాఫీ చేయా లని, నష్టపోయిన రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ కోరారు. ఏలూరు,సి.ఆర్.రెడ్డి కాలేజీ ఆడిటోరియంలో జరిగిన కొల్లేరు, తమ్మిలేరు,ఉప్పుటేరు వరద సమీక్ష కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఏలూరు జిల్లా కమిటీ తరపున వినతి పత్రం అందజేశారు. అనంతరం అన్నే భవనంలో కె.శ్రీనివాస్ మాట్లాడుతూ భారీ వర్షాలకు కొల్లేరు, బుడమేరు, తమ్మిలేరు, ఎర్ర కాలువ, గోదావరి వరదలు వల్ల, పెదవాగు ప్రాజెక్టు, నూజివీడు పెద్ద చెరువు గండ్లు వలన జిల్లాలో వేలాది ఎకరాలలో పంటలు దెబ్బతిని అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. పంట నష్టాల నమోదు నిబంధనలు సవరించి పంట ఏ మేరకు నష్టం జరిగినా ఎన్యుమరేషన్ చేసి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. నష్టాల నమోదులో కౌలు రైతుల పేర్లనే నమోదు చేయాలన్నారు. వరికి ఇన్ పుట్స్ సబ్సిడీ రూ.6వేలు నుండి రూ.10వేలుకు పెంచినట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

గండి పూడ్చిన గ్రామస్తులు

బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:ప్రధాన రహదారిలో పడిన గండిని గ్రామస్తులు స్వచ్ఛందంగా పూడ్చుకున్నారు. ఇటీవల వర్షాలకు పైదవారిగూడెం నుండి పట్టినపాలెం వెళ్లే ప్రధాన రహదారి కొట్టుకుపోవడంతో ఈ గ్రామాలకు మధ్య రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. స్థానిక సర్పంచ్ మడకం రామలక్ష్మి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని గ్రామస్తులసహకారంతో దగ్గరుండి గండిని బుధవారం పూడిపించారు. వివిధ గ్రామాలకు యధావిధిగా రాకపోకలు కొనసాగడంతో సర్పంచ్ రామలక్ష్మి ని గ్రామస్తులు అభినందించారు.

జీవనోపాధి కల్పించాలి : మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్

– నిత్యావసర ,రవాణా కొరుకు పడవలను ఏర్పాటు చెయ్యాలి
– కొల్లేరు లంక గ్రామాలను సత్వరమే ఆదుకోవాలి

కైకలూరు,మేజర్ న్యూస్: కొల్లేరు వరద ప్రభావిత ముంపు గ్రామాల్ని నాయకులతో కలిసి మాజీ శాసన సభ్యులు దులం నాగేశ్వరరావు (డిఎన్ఆర్) పర్యటించారు.

కైకలూరు మండలంలో ముంపు గ్రామాలు నత్తగుల్లపాడు, చటాకాయి, కొట్టాడా, పెంచికలమర్రు, వడ్లకూడితిప్పా, పందిరిపల్లిగూడెం, గుమ్మల్లపాడు, శృంగవరప్పాడు లలో పర్యటించి ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా వీక్షించి వారి సమస్యలను నేరుగా తెలుసుకుని ప్రజల తరపున జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి తమ విజ్ఞప్తిని తెలియచేస్తామని తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటి వరకు వారికీ రెవెన్యూ ద్వారా ప్రభుత్వం ఏలాంటి నిత్యావసర సరుకులు అందచేయ్యక పోవటం చాలా బాధాకరమని గతంలో ఇలాగే కొల్లేరు ముంపునకు గురిఅయినప్పుడు ప్రతి కుటుంబానికి నిత్యవసర సరుకులు జీవనోపాధి భృతి కల్పించి వారిని ఆదుకున్నామని అలాగే వారి రవాణా కోసం పడవలను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ముంగర నరసింహారావు పెంచికలమర్రు సర్పంచ్ జయమంగళ కాసులు, సోమల శ్యామ్ సుందర్, చటాకాయి సర్పంచ్ ఘంటసాల శేషారావు, గుమ్మల్లపాడు సర్పంచ్ కొయ్య గంగయ్య, శృంగవరపాడు సర్పంచ్ ఘంటసాలభాగ్యలక్ష్మి జగన్నాథం,పాల్గొన్నారు.

ధర్మారావు ఫౌండేషన్‌చే నిరుపేద కుటుంబానికి 20 సిమెంట్ బస్తాలు

పోడూరు,మేజర్‌న్యూస్ : మండలంలో వేడంగిపాలెం గ్రామ ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న కర్ణి ఇందిర,నాగబాబుకు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20 సిమెంట్ బస్తాలను అందజేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల ప్రచారంలో మంత్రి నిమ్మల రామానాయుడు ను నిరుపేద కుటుంబానికి చెందిన ఆఇరువురు కలిసి తమకు ఇల్లు లేదని,కనీసం రేకుల షెడ్డు ఏర్పాటుకు అవసరమైన గోడల నిర్మాణానికి సిమెంట్ బస్తాలు ఇప్పించాలని కోరగా తప్పకుండా చేస్తానంటూ హామీ ఇచ్చారు. అందులో భాగంగానే ఫౌండేషన్ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పెద్దలు మాట్లాడుతూ నీటిపారుదల శాఖ మంత్రిగా రామానాయుడు ఓపక్క బుడమేరు గండ్ల పూడిక పనుల్లో రాత్రింబవళ్లు నిద్రాహారాలు మాని అహర్నిశలు కష్టపడుతున్న మరోపక్క ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా సిమెంట్ బస్తాలను పంపడం ఆయన సేవా గుణానికి నిదర్శనంఅన్నారు. ఇటువంటి ప్రజానాయకుడు ఉండడం పాలకొల్లు నియోజకవర్గప్రజల అదృష్టమనిఅందుకు కృతజ్ఞత లువ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలోమీసాలసత్యనారాయణ, దుసనపూడి దొరబాబు (ఎంపీటీసీ), లంకలపాల్లి రవీంద్రప్రసాద్, లంకలపల్లి గంటయ్యా నాయుడు, గుడాల ప్రసాద్, కుక్కల మునీంద్రా,గుడాల నారాయణరావు, కోటి మధుసూదనరావు, జక్కంపూడి జయరాం, ఈలపకుర్తి బుజ్జి, పూతినీడి రంగారావు, లంకాలపల్లి సాయి, ఫౌండేషన్ సభ్యులు పీతల శ్రీనివాస్, మేడిశెట్టి కేశవ తదితరులు పాల్గొన్నారు.

నిరంతర విద్యా సాయం – నేడు పెద్ద మొత్తంలో వరద సహాయం

– సహాయం చేయడంలో మేటి బివీ రాజు విద్యాసంస్థలు
– రూ.25 లక్షల చెక్కును సీఎం రిలీఫ్ ఫండ్ పేరిట జిల్లా కలెక్టర్‌కు అందజేత

భీమవరం,మేజర్ న్యూస్: స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశం మందిరం నందు బి.వి రాజు (విష్ణు కాలేజ్) విద్యాసంస్థల చైర్మన్ కె.వి విష్ణు రాజు బుధవారం విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.25 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని కలిసి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ బివిరాజు కళాశాలల యాజమాన్యం పెద్ద మొత్తంలో సహాయం చేయడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు.సంపాదించడం ఒక్కటే ముఖ్యం కాదని, దాతృత్వం కలిగి ఉండటం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఈ విషయంలో బివి రాజు విద్యాసంస్థలు ముందు వరుసలో నిలుస్తాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

బివి రాజు విద్యాసంస్థలలో లక్షలాదిమంది విద్యను అభ్యసించి ప్రయోజకులు కావడానికి ఆనాడు బీవీ రాజు ముందు చూపుతో గొప్ప దాతృత్వం కలిగి ఉండటం కారణమని, దీని గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. నూతన జిల్లాగా ఏర్పడి సరైన మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్న సమయంలో బీవీ రాజ విద్యాసంస్థలు వసతి గృహాలు, సమావేశ మందిరాలను వినియోగించుకోవడానికి జిల్లా యంత్రాంగానికి నిరంతర సహాయ సహకారాలు అందించడం ఎంత ముదావహం అని కొనియాడారు.

పశ్చిమగోదావరి జిల్లా నుండి నేటి వరకు 13 మంది దాతలు రూ.47,88,500లు వరద బాధితులకు ఆర్థిక సహాయం అందించడం ఎంతో అభినందనీయం అన్నారు. బీవీ రాజు విద్యాసంస్థల చైర్మన్ కె.వి విష్ణు రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయవాడ వరదలను చూసి చెలించిపోయానన్నారు. వరద బాధితులకు ప్రభుత్వం నిరంతరం ఎంతో సహాయం చేస్తున్న, మా వంతుగా ఎంతోకొంత సహాయం చేయాలని నిర్ణయించుకొని ఈరోజు వరద బాధితులకు అండగా నిలిచేందుకు రూ.25 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ కు అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టిరాహుల్ కుమార్ రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి జె .ఉదయభాస్కరరావు పాల్గొన్నారు.

గణపతి ఫ్రెండ్స్ సర్కిల్‌చే ఆహార పొట్లాలు పంపిణీ

ఏలూరు, మేజర్‌న్యూస్ : విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఏలూరు పట్టణం 40 డివిజన్ ఏటి గట్టు గణపతి ఫ్రెండ్ సర్కిల్ యువకుల ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు అందజేశారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా యువకులు విరాళాలు సేకరించి ఆహారం వండించి ప్యాకింగ్ చేశారు. ప్రత్యేక వాహనంలో మంగళవారం విజయవాడ తీసుకెళ్లి వరద బాధితులకు అందించామని యూత్ సభ్యులు వెల్లడించారు.

వరద బాధితుల సమస్యలు తెలుసుకున్న ఆర్డివో,డ్వామా పిడి

వేలేరుపాడు,మేజర్‌న్యూస్: వేలేరుపాడు మండలంలో తూర్పుమెట్ట, నార్లవరం,తిరుమలాపురం,గ్రామాలనుబుధవారం జంగారెడ్డిగూడెం ఆర్డిఓ కె.అద్దయ్య, డ్వామా పిడి ఎ.రాము, తహశీల్దారు డివి సత్యనారాయణ పర్యటించారు.ఈపర్యటనలో తూర్పుమెట్ట గ్రామం లోని పునరావాస కేంద్రంలో ఏర్పాటు చేసిన జనరేటరు పనిచేయక పోవడంతో దాని స్థానంలో వేరే జనరేటరును యుద్ధప్రాతిపధికన ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అలాగే గ్రామాల్లో 25కేజీల బియ్యం, కాయగూరలను పంపిణీ చేయాలని అధికారులకు ఆర్డివో అద్దయ్య ఆదేశించారు. గ్రామంలో పారిశుధ్య పరిస్థితులను పరిశీలించారు.గోదావరి నది తగ్గు ముఖం పడుతున్నప్పటికీ అప్రమత్తంగా ఉండి అధికారుల సూచనలను పాటించాలని గ్రామ ప్రజలను కోరారు.

964 మంది పోలీసులతో సిఎం పర్యటన బందోబస్తు

ఏలూరు,మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో ఏలూరు సి ఆర్ ఆర్ రెడ్డి కాలేజ్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంనకు ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అదనపు ఎస్పి 1,డీఎస్పీలు 5,సీఐలు 20,ఎస్ఐ లు 46 ఏఎస్ఐలు హెడ్ కానిస్టేబుల్స్ పోలీస్ కానిస్టేబుల్స్ 450,హోం గార్డ్ 145,స్పెషల్ పార్టీ స్టాప్ 105 మొత్తం 964 గురు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా బందోబస్తుకు రాబడిన సిబ్బందికి బందోబస్తులో నిర్వహించవలసినటువంటి విషయాలపై చేయవలసినటు వంటి పనులను గురించి సిబ్బందికి బ్రీఫింగ్ ఇచ్చినారు.ఏలూరు జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగాఏర్పాటు చేసిన సమావేశంలో ఏలూరు జిల్లా పోలీసుల పనితీరును ముఖ్యమంత్రి మెచ్చుకున్నారు. ముఖ్యంగా నూజివీడులో హఠాత్తుగా వచ్చిన వరదల సమయంలో జిల్లా పోలీసులు వెంటనే స్పందించి 85 మందిని ముంపు ప్రమాదం నుండి కాపాడిన తీరు గురించి ఎస్పీని ప్రత్యేకంగా మెచ్చుకోవడం జరిగింది. అదేవిధంగా వాటర్ డ్రోన్‌ని ఉపయోగించి వరదలలో మునిగిపోతున్న వ్యక్తులను ఏ విధంగా రక్షించవచ్చు అనేదానిమీద డెమోనీ ముఖ్యమంత్రి వీక్షించి అటువంటి టెక్నాలజీని గుర్తించి ఉపయోగములోనికి తీసుకురావడానికి ఎస్పీ చేస్తున్న ప్రయత్నాలను కూడా ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐజి అశోక్ కుమార్ పాల్గొన్నారు.

జర్నలిస్టు గొల్లమందల శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే రోషన్ కుమార్ పరామర్శ

విజయవాడ/జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్: జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం గ్రామానికి చెందిన టిడిపి నాయ కుడు, సీనియర్‌జర్నలిస్టు గొల్లమందల శ్రీనివాస్ గుండె సంభంధిత సమస్యతో విజయవాడ వైవిరావు హాస్పిటల్లో చేరారు. సమాచారం తెలుసుకున్న శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ విజయ వాడలో గల వైవి రావు హాస్పిటల్‌కు చేరుకొని గొల్లమందల శ్రీనివాసుని కలిసి పరామర్శించారు.ఆయనకు మెరుగైన వైద్యం అందించేలా డాక్టర్స్‌తో మాట్లాడి శ్రీనివాస్‌కి అన్ని విధాల అండగా ఉంటా అని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు